
# ఇంజినీరింగ్ అధ్యాపకులకు ఐఐటీల్లో శిక్షణ

- ఆధునిక బోధనా విధానాలు నేర్పడమే లక్ష్యం
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- రూ.30 కోట్లు సమకూర్చిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్



ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యలో నాణ్యత పెంచేందుకు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు బోధన అందించి... వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా అధ్యాపకులకు ఆధునిక బోధనా మెలకువలు నేర్పేందుకు ఇంజినీరింగ్ విద్యలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తాజాగా నెలకొల్పింది. అందుకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్(ఐఎన్ఏఈ), ఐదు ఐఐటీలు బాంబే, మద్రాస్, ఖరగ్‌పుర్, కాన్పుర్, దిల్లీలు సహకరిస్తున్నాయి. దీనికోసం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఇప్పటికే రూ.30 కోట్లు సమకూర్చడం విశేషం. ఏఐసీటీఈ ఎంపిక చేసిన ప్రైవేటు కళాశాలల అధ్యాపకులకు ఐఐటీలు శిక్షణ ఇవ్వనున్నాయి. సొంతంగా, అనుభవపూర్వకంగా నేర్చుకోవడం, ఇతరులతో కలిసి పనిచేయడం వంటి వాటిల్లో వారికి తర్ఫీదు ఇస్తారు.

## ఏఐసీటీఈ మరిన్ని సంస్కరణలు

- ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్, ఇతర బ్రాంచీలతోపాటు బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బీబీఏ), బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(బీసీఏ) లాంటి దాదాపు 25 కోర్సుల్లోనూ ఏఐ, డేటా సైన్స్ సిలబస్‌ను ప్రవేశపెట్టనున్నారు. అందుకు 20 కమిటీలు పనిచేస్తున్నాయి.

ఆధునిక, డిమాండు ఉన్న వాటిని విద్యార్థులు కోరుకుంటున్నారు. ఈక్రమంలో ఎంటెక్ స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్ టెక్నాలజీ, డేటాసైన్స్ లాంటి వాటితోపాటు కంప్యుటేషనల్ సైన్స్ అండ్ బయో-ఇంజినీరింగ్ లాంటి కో-ఇంజినీరింగ్ కోర్సుల(సైన్స్, ఇంజినీరింగ్ మిళితం)ను ప్రవేశపెడుతున్నారు.

- ఏఐసీటీఈ గుర్తింపు ఉన్న ప్రతి కళాశాలలో పరిశోధన-అభివృద్ధి(ఆర్అండ్‌డీ) కేంద్రాలను తప్పని